ఇదియొక గొప్పగాదు-	This is of no consequence.
వాడు హాయిగా నున్నాడు-	He lives at ease.
క్రీస్తు తనప్రాణమునిచ్చి మన పాపములను పోగొట్టినాడు-	Christ has atoned for our sins with his life.
నాకు జ్వరమువచ్చినది-	I caught fever.
ఆపత్రముమీద ముగ్గురు సాక్షివ్రాళ్లు చేసినారు-	The bond was attested by three persons.
నీజవాబుకు నిరీక్షిస్తు వున్నాను-	I am expecting your reply. I am awaiting your reply. I am waiting for your reply. I am attending your reply.
హిందువులు ఆవుపేడతో ఇండ్లుఅలికెదరు	The Hindus daub the floors with cow-dung.
గోడకు వెల్లవేసినారు-	The wall was white-washed.
వాడు మేడమీదనున్నాడు-	He is upstairs.
వాడు క్రిందవున్నాడు-	He is downstairs.
వేటకుక్కలకు చిక్కములు కట్టెదరు-	Hounds are muzzled.
ఈయుత్తరమునకు పైవిలాసము వ్రాయలేదు-	This letter is not directed or superscribed.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జమీందారిగుఱ్ఱములకు తిండెక్కువ పని తక్కువ-	The horses of Zamindars of overfed and underworked.
ఈదోవ బాగా నలగలేదు-	This is an unbeaten path.
కృష్ణుడు రాధయొక్క పైటను తొలగించినాడు-	Krishna uncovered the breast of Radha.
పొట్టేలు గొఱ్ఱెను పొల్లినది-	The ram tupped the ewe.
కొన్ని పక్షులు అన్ని ఋతువులలోను సంగమము చేయును	Some birds couple or tread in all seasons.
అకంసాలి బంగారును ఒరుపుకురాతిమీద నొరచిచూచి అది ఎనమిదోవన్నె బంగారమని చెప్పినాడు	The Goldsmith touched the gold on a touchstone and said that it was of eight touches.
ఈగుఱ్ఱముదగ్గిర కొన్ని కొంటెచేష్టలు వున్నవి	This horse has some bad tricks
ఇది ముమ్మాటికి తప్పు	This is triply wrong.
వాడు పొట్టిగుంటు	He is a stumpy figure .
బొంబయిలో పదిఅంతస్తులమేడలనేకము లున్నవి	In Bombay there are many ten-storied buildings.
వాడు మెల్లమాపుస్తామాడు	He squints.
ఓరుగొల్లుదగ్గర రోడ్డు పశ్చిమమునకు తిరుగుచున్నది	The road makes a curve or bend at Warrangal towards the west.
కలెక్టరుకు నలుగురు బంట్రోతులుౖనాతి	Four peons attend upon the Collector.
వానిది బుఱ్ఱముక్కు	He is bottle-nosed.
నాబట్టకు యెఱ్ఱంచు వేసినారు	My cloth was bordered with red.
బ్రాహ్మణులు ఉపనయనమునాడు చెవులు కుట్టించుటకు	Brahmins bore their ears on the day of thread ceremony.
ఏమైనాసరే నేనాపనిచేస్తాను	Come what will, I will do that.
అతనికి పదజాలము తెలియదు	He has no command of vocabulary.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆమెను ఎంతఓదార్చినా.వినక యేడ్చినది	She wept and refused to be comforted
దారము ఉండచుట్టుము	Coil the thread.
ఆసంగతులు సంవత్సరవారీగా వ్రాయబడియున్నది	The events have been chronologically recorded.
నాకు చలిగొట్టుచున్నది	I feel chill.
వాడు పెళ్ళాము పిల్లలతో ముచ్చటలాడుచున్నాడు	He is chatting with his wife and children.
సరససల్లాపము	Merry talk.
ఆమెవద్ద అనేక సారస్యములున్నవి	She has many charms.
తోటకు దోహదము చేసినాడు	He dressed the garden.
ఏముఖము పెట్టుకొని ఆలా చెప్పినాడు?	Had he the face to say so ?
పిల్లకాయలు ఆమెను వెక్కిరించినారు	The boys made faces at her.
రెప్పపాటులో వస్తాను	I shall come in the twinkling of an eye.
వాడు ఆశుకవి లేక నిమిషకవి	He is an extempore poet.
వాడు వికటకవి	He is facetious or humourous poet.
వాడునన్ను భోజనమునకు పిలిచినాడు గాని రాలేనని మనవిచేసుకున్నాను	He asked me to dinner but I execused myself.
ఇప్పుడు వానికినాకు ఉత్తర ప్రత్యుత్తరములు లేవు	I have no correspondence with him now.
వానికి రెండుడబ్బులిమ్ము	Give him two coppers.
అన్నములో రాళ్లు	Grits in the food.
ఉంగరము బిగువుచేత కండలోనికి దోసుకునిపోయినది	The ring has grown into the flesh.
వాడు గొలుసుకట్టు వ్రాయలేడు	He cannot write running hand
వాడు మొలకచనుల ప్రాయముగల చిన్నదానిని వివాహము చేసుకున్నాడు	He married a girl of sprouting breasts.
వాడు గుడ్డ గంజి పెట్టినాడు	He starched the cloth.
నోరుజారి వచ్చినమాట	Slip of the tounge.
కలం పొరపాటు	Slip of the pen.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అచ్చుపొరపాటు	Printer's devil.
వ్రాతలో వచ్చిన తప్పు	A clerical error.
ఇది కస్తూరివాసన కొట్టుచున్నది	This smells of musk.
స్త్రీలలో నిదానము తక్కువ	The sex is very rash.
వానియింటిలో అరువదిమంది సిబ్బంది వున్నది	His house establishment consists of sixty persons.
నేనప్పుడు స్థలాంతరమందుంటిని	I was then elsewhere.
ఈగుర్రమునకు విత్తులు తీసినారుకాని దానికి తియ్యలేదు	This horse is a gelding but the other one is entire.
వాడు నన్ను భోజనమునకు పిలిచినాడు	He engaged me to dinner. He invited me to dinner. He asked me to dinner.
తలుపునకు ఇత్తడిగుబ్బలు వేసినారు	The door is embossed with brass.
ఆమెగోడకు నాలుగు మేకులు కొట్టినది	She drove four nails in the wall.
ఆయుత్తరమునకు చిత్తుకుదిర్చినాను	I have prepared the draft of the letter.
మనము ఇండ్లలో తలగుడ్డలు పెట్టుకొనము	We do not put on turbans indoors.
వానివల్ల నాకభ్యంతరమయినది	I was detained by rain.
వాడు చావవలసినదే	He deserves death.
వాడు కడుపునిండా నీళ్లు త్రాగినాడు	He drank deep.
వాడు నాకు లెక్కా పత్రమా?	What care I for him?
చీట్లువేసి ఆవ్యవహారము పైసలుచేస్తారు	They will decide the matter by casting lots.
నాకు పడిసెము పట్టినది	I caught cold.
ఈచిన్నవానినిచూస్తే నాకుముచ్చట	I delight in this boy.
ఆమె నాభార్యప్రసవమైనప్పుడు మంత్రసానితనము చేసినది	She delivered my wife.
పచ్చళ్లు ఊరగాయలు అన్నములో రుచిని పుట్టించే వస్తువులు	Chutneys and pickles relish food.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేను చెప్పినమాటలను మీరుకూడా వెంటనే చెప్పుతూరండి	Repeat the words after me.
వాడు ఆకావ్యమును రాజునకు కృతియిచ్చినాడు	He dedicated the poem to the king.
ఈదేవాలయము శివునిది	This temple is dedicated to Siva.
నీవు వెక్కసముగా తినకూడదు	You should not eat to repletion
ఆపక్షి నాతలమీద రెట్టవేసినది	The bird has muted on my head.
వర్షము వచ్చేటట్టువున్నది	It is about to rain or it is likely to rain.
ఈఇల్లు తూర్పుముఖముగా నున్నది	This house faces the east.
ఆపటమును గోడకు మేకులతో అంటించినాడు	He nailed the chart on the wall
ఈనాణెములు యిప్పుడు చలామణికావు	These coins do not go now.
నాసులోచనమును తీసుకొనిరా	Bring my glasses or spectacles
ఆయిల్లు బావురు మంటున్నది	The house looks naked.
వానిని తిట్టినారు	They made mouths at him.
వాడు నా సనాముడు	He is my namesake.
బ్రాహ్మణులు పెండ్లిండ్లలో పొట్టనిండా కూరుతారు	Brahmins cram their stomachs during marriage festivals.
వాడు దుస్తులు అరువుధరలకు యిస్తాడు	He sells clothes on credit.
ఈగ్రంథములో బొమ్మలు పటములు ఉన్నవి	This is an illustrated book.
కాలము వృధాగా గడుపవద్దు	Do not idle away your time.
ఈశ్లోకమందలి సారస్య మిది	This is the cream of the verse
నీయుత్తరము నమ్ముకొని యీపని చేసినాను	I did this on the credit of your letter.
వారు ఊరంతా దీపములు పెట్టినారు	They illuminated the whole town.
ఆమె పిల్లను జోకొట్టినది	She hushed the child.
పిల్లవాడు సేరుచక్కెర బొక్కినాడు	The boy crammed a seer of sugar.
ఇదిచూడగానే నాయొడలు ఝల్లుమన్నది	The sight made me crawl all over.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హిందువులలో పనికిమాలినవాడు అనుటకు విధవ అనుమాట పరిపాటి అయిపోయినది (E.G. ఛీ విధవా అవతలికి పో)	"Widow" has become a by-word among the Hindus for a worthless creature.
ఈకావ్యము ఇనుపగుగ్గిళ్లు (అనగా క్లిష్టమైన పదములతో గూడినది)	This poem is full of jaw-breakers.
ఆగోడలో రెండిటికల వరుస తీసివేసినారు	Two courses of bricks in the wall were removed.
నీవు కంటికి పొరలు దీయుగలవా?	Can you couch the eye?
పట్టణములోకంటె పల్లె గ్రామములో సుఖము	Country life is happier than town life.
వాడు పిత్తినాడు	He broke wind or he farted.
ఆగోడ రొమ్ముకలెత్తున్నది	The wall is breast high.
వాడు బక్కపలచని మనిషి	He is a lean man; he is a thin man.
ఆపిల్ల సళాకువంటిది	She is a slim girl.
వాడు లోలోపల నవ్వుకున్నాడు	He laughed in his sleeve.
వాడు కలమునకు పాళీ పెట్టినాడు	He slit the pen.
నాకు పీనుగకంపు కొట్టుచున్నది	I smell a corpse.
ఆస్థానకవి	A court poet.
షష్ట్యంతములు	Dedicatory stanzas.
చాటుధారపద్యము	An epigram.
వాని ముఖము చిన్నబోయినది	He is out of countenance.
వాడు చపలచిత్తుడు	He is a crack.
వాడు పువ్వులరంగడు or కుచ్చులరంగడు	He is a coxcomb.
నాచెప్పులు కిరుకిరుమనుచున్నవి	My shoes are creaking.
వారంతా ఒక దేశస్థులు	They are all country cousins.
చైత్రమాసము ఇంగ్లీషునెలలో మేనెలతో సరియైనది	The Telugu month Chaitra corresponds with the English month May.
వాడు తనకు పైకిబట్టలు లేకపోయినా సరేగాని పుస్తకములు కొనుక్కుంటే చాలుననుకొన్నాడు	He denied himself clothes that he might buy books.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేను వస్తా, గట్టిగా నమ్ము	I shall come, depend upon it.
నేనుపోలేక నాబదులు నాతమ్ముని పంపినాను	I could not go and deputed my brother.
ఈసరుకులకు గిరాకిలేదు	There is no demand for these goods.
ఈగుర్రమును బండికిఅలవాటుచెయ్యలేదు	This horse is not broken in to the carriage.
వాడు పరుగెత్తి రోయుచున్నాడు	He is out of breath with running
నీకోపమును అడుచుకొనుము	Digest your anger or suppress your anger.
పెట్టెపగలగొట్టి తెరచినాడు	He broke open the box.
వాడు చాలా శుష్కించియున్నాడు	He is much reduced or broken.
కురుపుమండుచున్నది	The boil burns.
కురుపు చితికినది	The boil has burst.
వాళ్లు అన్నదమ్ములేమో?	Who knows but they are brothers?
వాడు వ్యవహారస్తుడు	He is a man of business.
వాడు తదేకధ్యానముగా నున్నాడు	He is buried in thought; he is absorbed in meditation.
ఒకరు మనకు ఏలా చేయవలెనని కోరుతామో మనమొకరికి ఆలా చేయవలెను	We must do as we would be done by.
ఆదిగోఅడుగులు తుల 3అడుగులుఅర్జా	It is five feet by three.
నేనుగుండీలు పెట్టుకున్నాను వాడు గుండీలువిప్పుకున్నాడు	I have buttoned my coat but he has unbuttoned his.
నేను వానియింటిమీదుగా వచ్చినాను	I came by his house.
ఆవును తోకపట్టుకుని యీడ్చినాడు	He pulled the cow by the tail.
వాడు కృష్ణవేషము వేసినాడు	He acted the character of Kistna.
ఈనోటుతీసుకొని రూకలిమ్ము	Give me change for this note.
నీవు చిన్నతనములో పాటుపడి చదువుకొనకపోతే పెద్దవాడవై విచారపడుదువు	You will rue your condition in your after-life if you do not take pains to gather knowledge in youth.
గుర్రము చెవులు నిక్కబెట్టినది	The horse cocked his ears.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆపిల్లయింకా మగనితో కాపురము చేయటములేదు	The girl is not yet cohabiting with her husband.
పిల్లకాయుపద్దెములు చేస్తూవుంటే తల్లికిచాలాముచ్చట	Mother delights in the tumbles of a tottering infant.
సన్నని లిపి కండ్లకు జబ్బు	Small type tries the eyes or injures the sight.
వాడు మాట్లాడితే తుంపర్లు పడుతవి	He sputters in speaking.
ఆబల్ల కదలకుండా కాళ్ళక్రింద రాళ్లుయెత్తుపెట్టినాడు	He put stones under the legs of the table to steady it.
రెండేండ్లలో అట్టె చుక్కవలె ఎదుక్కు వచ్చినాడు	Within two years he started up.
ఈపాన్పమీద పుష్పములు చల్లినారు	This bed is sprinkled with flowers.
ఆయనకు ప్లీడరీలో ఇరువది సంవత్సరముల అనుభవమున్నది.	He is a pleader of twenty years standing.
వాడు పైవాండ్లను మంచిమాటాడుకొన్నాడు	He has spoken his superiors fair.
ఆమెబిడ్డను ఊపిరితిరగకుండా చేసి చంపినది	She smothered the child.
వాడు నిద్రలో చొల్లుకార్చుకుంటాడు	He slabbers or drivels in sleep.
ఆమె యుంగరము వేలినుంచి జారవిడిచినది	She slipped the ring off her finger.
ఇది ముడుపుకత్తికాదు	This knife does not shut.
ఈభక్ష్యములు నైవేద్యమునకుగాను చేయబడినవి	These are show cakes.
ఈచల్ల పుల్లరొడ్డు-చిచ్చు	The buttermilk is very sharp.
వారు వకరినొకరు చెయ్యి ఆడించుకున్నారు	They shook hands with each other.
వాడు పథ్యములో వున్నాడు	He is on diet.
ఆమెశరీరము చిరుచెమటలతో నిండియున్నది.	A dew of sweat covers all her body.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆపిల్ల తల్లితోక (అనగా నిమిషమయిన ఎడబాసియుండదు)	The child is a shadow of the mother.
పిల్లలు నాపుస్తకములను గంద్రగోళము చేసినారు	The boys have deranged all my books.
పుష్పము వికసించినవెంటనే సువాసన వచ్చుచున్నది.	Soon after the flower is developed sweet odour is sent out.
వాడు గమ్యస్థానమును చేరలేదు	He did not reach the goal or destination.
వానకాలపు చదువులవల్ల విద్యరానేరదు	We cannot earn knowledge by desultory study.
మేము వానిపంచను బ్రతుకుచున్నాము.	We live under his umbrage or shadow.
బియ్యము సంచిలో పోసి కుట్టినాడు	He sewed the rice up in the bag
పిందపుట్టేటప్పుడు పువ్వు ఎండిపోవును.	Flower withers away when the fruit *sets*.
పెరుగు తోడుకొనేటప్పుడు తీపి	Curd is sweet when it *sets*.
వారివారియోగ్యతలకు తగిన బహుమానములను పొందినారు	They were rewarded according to their merits or deserts.
ఆకథ సవిస్తరముగా చెప్పుము	Relate the story in detail.
గడియారపు పని బహుసున్నితము	Watch making is a very delicate affair.
ఉతికిననీళ్లలో నుతకకుండా వేరేవేరే నీరు పోసిగుడ్డల నుతకవలెను	You must wash the clothes in several waters.
తలుపు ఉతకమీద డుచున్నది	The door turns on the hinge.
ఎగుడుదిగుడు రోడ్లమీద బళ్లు కుసకుసలాడును	Rough roads make the carriages jolt.
పన్ను ధాన్యరూపముగా యిస్తున్నారు	The tax is paid in kind.
నీపళ్లు రాలకొట్టుతాను	I shall knock your teeth out.
నాతల గోడను కొట్టుకున్నది	My head knocked against the wall.
ఆస్తి తమ్మునిపరం చేసినాడు	He conveyed the estate to his brother.
నీవు నాతో సరిరాగలవా?	Can you cope with me ?
ఈసైకము నాపేర జమకట్టుము	Carry this money to my credit, or credit me with this money.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆబిడ్డ పాకులాడుచున్నాడు	The child is creeping.
ఆగ్రంథమును ఖండించినాడు	He criticised the book.
గీతగీచి దానికడ్డముగా యింకొకగీత గీయుము	Draw a line and cross it.
వాడు నన్ను మొట్టినాడు	He knuckled me on the head.
ఆమె కష్టపడుచున్నది	She is in labouring.
వాడు దొరలతరహాగా తల కత్తిరించుకున్నాడు	He cropped or trimmed his hair after Europeans.
నాగుర్రము వెనకబడ్డది	My horse lagged.
ఆపీపా కారుచున్నది	The cask leaks.
ఆమె పన్నిద్దరికి వంటచేసినది	She laid or prepared a table for twelve.
కంచరగాడిదె గుర్రమునకు గాడిదెకు బుట్టినది	Mule is a cross between horse and ass.
అది మోకాలు బంటి	It is knee-deep.
వాడు ఆవుత్తరము తనదస్తూరి అని తెలుసుకోలేకుండా వ్రాసినాడు	He wrote the letter in a disguised hand.
నేను గుక్కెడు నీళ్లు త్రాగినాను	I took a draught of water.
నాలుగురోజులకు ముందో వెనకో వాడు చస్తాడు	Sooner or later he will die.
మంత్రములచేత దయ్యమును కట్టు గట్టినాడు	He laid the ghost by spells.
వానినోట నువ్వుగింజ నాటదు	He is a leaky vessel.
వాడు కర్రపూనుకొనియున్నాడు	He leans on a stick.
ఆమె బియ్యము జల్లించుచున్నది	She is screening rice in the sieve.
ఇది స్తూఃశల్యపరీక్ష	This is a close and searching examination.
ఈకోటుకు అన్నీ కుట్లే	This coat is full of seems.
నీవు ఆపని జాగ్రతపుచ్చుకొని చెయ్యవలయును	You must see it done.
నేను దాని విషయములో జాగ్రత పుచ్చుకుంటాను	I shall see to it.
రాత్రికాగానే వెళ్ళిపోయినాడు	He went away when it fell night.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దీపము ఆరిపోయినది	The lamp expired.
దీపము ఆర్పివేయుము	Put out or extinguish the lamp.
సీతాకాలములో మామిడిపండ్లు వుండవు	Mangoes are out of season in winter.
వెండ్రుకలు ఊడిపోతున్నవి	The hair falls off.
వాడు తడుముకుంటూ నాలుగుమాటలు చెప్పినాడు	He faltered out a few words.
నేను వానిని ఊరు వెలపలదాకా సాగనంపివచ్చినాను	I saw him through the town and came back.
నేను గురువులేకుండా వ్యాకరణంగ్రహించినాను	I learnt grammar without reader.
మీరు సాగిపదండి నేను వెంబడిలో వస్తువున్నాను	You had better proceed, I shall bring up the rear.
గులాబిపువ్వులు యేకాలమూ వుంటవి	Roses are always in season.
నాకీదినము వళ్లు భారంగావున్నది	I feel heavy to-day.
కలమునకు పాళీ పెట్టిపెట్టు	Please nib the pen.
వాడు దానిబుగ్గ గోటితోగిల్లినాడు	He nipped her cheek.
వాడు దానిబుగ్గ నదిపినాడు	He pinched her cheek.
కుక్క యెండలో రొజుచున్నది	The dog is panting in the sun.
అది తాకిచూస్తే పట్టువలెనున్నది	It feels like silk.
నేను యీరూపాయిని వట్టంలేకుండా మార్చినాను	I changed my rupee at par.
ఆమె పాపట తీసుకుంటున్నది	She is parting her hair.
నాచెయ్యి తిమ్మిరియెక్కినది	My hand is benumbed or my hand feels dead.
వాడు వంకరటింకరగా వక వుత్తరమును గోకినాడు	He scribbled a letter.
నీముఖము కందినది	Your face is scorched.
తంబుర మీటుము	Finger the drum or tamboor.
ఇది నా తొలిచూలి బిడ్డ	This is my firstling.
ఏమో శాస్త్రము చెప్పినట్టుగా	As the saying is.
వేడినీళ్లుబడి ఆమెవేళ్లు బొబ్బలెక్కినవి	She scalded her fingers with hot water.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాడు విద్య బహుస్వల్పముగా చదువుకున్నాడు	His scholastic attainments are very low.
ఆపెట్టెలో చాలా అరలువున్నవి	The box has may partitions.
వాడు నన్ను నోరెత్తనివ్వకుండా మాట్లాడినాడు	He out-talked me.
వాడు చచ్చినాడట	They say he is dead.
ఆయుయ్యాల పదియూపులూగినది	The swing made ten oscillations.
నేను దినమువిడచి దినము స్నానము చేస్తాను	I bathe every other day or in alternative days.
స్ఫుటముగా మాట్లాడు	Speak out.
కుందేటిని కుక్కలు పసిపట్టినవి	The dogs scented the hare.
వాడు కోటగోడను ఎక్కినాడు	He scaled the fort wall.
వాడు చేపపొలుసు పొయ్యేటట్టు కడిగినాడు	He scaled the fish.
కోడి రెక్కలను ఝాడించుచున్నది	The fowl flaps its wings.
ఏనుగు చెవులను ఝాడించెను	The elephant flapped its ears.
వాడు నాగుర్రానికి నూరు రూపాయిలు ఇస్తానన్నాడుగాని నేనొప్పలేదు	He offered one hundred rupees for my horse but I declined.
దిక్కుమాలిన పిల్లి పాలన్నీ ఒలకపోసినది	Curse the cat, it has spilt all the milk.
ఈనారింజపండులో ౧౦ తొనలున్నవి	This orange contains 10 flakes.
వానికి నిలువుగుడ్లు పడ్డవి	His eyes fixed.
ఈలోగిటికి నాలుగు మెట్లు వరుసలున్నవి	This building contains four flights of steps.
వాడు బ్రతికియుండగానే తోలు ఒలిచివేసినాడు	He was flayed alive.
నాముద్దులబిడ్డా ఇట్లారా	Come here, my darling or fondling (dear child).
వాడు చచ్చినా దీని భావమేమో చెప్పలేడు	He cannot tell for his life what this means.
నేనింటికి వెళ్లుచుండగా ఒకపీనుగు ఎదురుపడ్డది	I met a funeral on my way home.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేనింటికి వెళ్లేటప్పటికి చీకటిపడ్డది	It got dark when I got home.
వాడు పద్మాసనము వేసుకుకూర్చున్నాడు	He sits cross-legged.
వాడు పంక్తులు తప్పి చదువుచున్నాడు	He cross-reads.
నీబుర్ర పగలకొడతాను	I shall crack your crown.
ఉంగరములు చుట్టుకునిపోయిన వెంద్రుకలు అందము	Curled hair is beautiful.
ఆమె కన్నెరికమును చెరిపినాడు లేక ఆమెకు కన్నెరికము పెట్టినాడు	He deflowered her.
వానిదుకాణంలో కొనేవాళ్లు చాలామంది వున్నారు	He has many customers.
నేను వానిదుకాణములో వాడుక పెట్టెదను	I shall give him my custom.
వాడు గ్రొంతు కోసేవాడు	He is a cut-throat.
నీవు పెద్దలతో హాస్యము చేయకూడదు	You should not cut jokes with your elders.
వాడు తల్లిని దైవముగా చూస్తున్నాడు	He deifies his mother.
వారు బోటు స్తంభము దింపివేసినారు	They dismasted the boat.
ఇదిలేనిది నాకు గడియదు	I cannot dispense with this.
నాకు కండ్లు తిరుగుచున్నవి	I am dizzy or I am giddy.
నేను నీగుణము కనిపెట్టుటకు ఆలామాట్లాడినాను	I spoke in that manner to feel your temper.
ఆమె యీగలను తోలుచున్నది	She flaps off flies.
ఆపుస్తుక మిలా తెచ్చిపెట్టుము	Get me that book.
దారము నడుమ చిక్కుకున్నది	The string got between.
పుస్తకములో కాగితములకొనలను మణగనియ్యవద్దు	Do not make dog's ears in the book.
ఆమసీదుమీద మూడుగుమ్మటము లున్నవి	The mosque has three domes.
అపుస్తుకము వకరిచేతిలోనుంచి వకరందుకొని నాకు యివ్వండి	Pass me that book.
ఆమె జడవేసుకున్నది	She plaited her hair.
నేను రేపుమీబసకు వస్తున్నాను	I shall go to your quarters to-morrow.
అన్నము పాసినవాసన కొట్టుచున్నది	The food is rancid.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మేమంతా ఆయన ఆశ్రితులము	We are all his retainers.
ఆమె వకరితో కలిసిమెలిసి మాట్లాడేమనిషికాదు	She is very reserved.
ఆరోగి శరీరము పొట్టూడిపోతున్నది	The patient's skin scales off.
తా చెడ్డకోతి వనమెల్ల చెరచును	Vile in itself spoils the grove.
వాడు పాపమునకు వడికట్టుకున్నాడు	He sold himself to do evil.
వారిలోవారికి కొన్ని మనస్పర్థలున్నవి	Some misunderstandings exist between them.
ఈపక్షికి క్రిందటినెలలో రెక్కలు రాలి మళ్లీ వచ్చినవి	This bird moulted last month.
రాజుంచుకున్నదానికుమారుడు సింహాసనమునకు వచ్చినాడు	King's natural son came to the throne.
వాడు నాకు గొప్పఉపకారములు చేసినాడు	He did me good offices.
కొబ్బరికాయ కొట్టవద్దు	Do not open the cocoanut.
ఈక్రొత్తగుడ్డకు ఒక పాతతునక అతుకు వేసినాడు	He patched the new cloth with an old piece.
చిలకకొయ్య-వొంకి	A peg.
డేరా మేకులు	Pegs of the tent.
ఫిడేలు బిరడాలు	Pegs of the fiddle or stops of the fiddle.
బొంగరము ముల్లు లేక ఆణి	Peg of the top.
అధికమాసమువచ్చిన సంవత్సరము	An embolismic year.
ఈపని నేను నెగ్గించలేను	I cannot effect this business.
వాడు మాకు పక్క యింటి పొరుగు	He is our next door neighbour.
అవి బండెడ్లు ఇవి గంతయెడ్లు	Those are draft-bullocks and these are saddle bullocks.
మేమిక్కడికి వచ్చేటప్పటికి వాడు గోడమూల తిరిగినాడు	He just doubled the wall when we came here.
చంద్రునికి పదునారు కళలు	The moon has sixteen phases.
సహస్రపత్రకమలము	A lotus of thousand petals.
వాడు చెవిలో గులిమి తీసుకుంటున్నాడు	He is picking his ears.
ఆమె పిల్లకు పేలుచూస్తున్నది	She is picking her child's head.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాకొక ముల్లు గుచ్చుకున్నది	A thorn pierced into my foot or a thorn pierced my foot.
ఒక చిటికె పొడుము వేయుము	Give me a pinch of snuff.
నిలువనీడ, పట్టుకొమ్మ లేకుండా నున్నాడు	He is driven from post to pillar
నాకొరకు బోయీలను అంచెలు పెట్టినాడు	He posted bearers for me
నాభార్య నాకొకపిల్లను కని పెట్టినది	My wife presented me with a child.
వాడు తనగుఱ్ఱమును నాగుఱ్ఱముతో పందెము వదలినాడు	He raced his horse against mine
పదిమంది కూలీలను, నాలుగెడ్లను, వెట్టికి కొట్టుకు రావలసినదని కలెక్టరుగారు హుకుమిచ్చినారు	The collector made a requisition for ten coolies and four bullocks.
వాడు ఏకాంతముగా నుంటాడు	He lives very retired.
ఇది అది అని విచారించక నగలన్ని తెగనమ్మివేసినది	She sold her jewels right and left.
పిల్లవాడిప్పుడు సున్నలు చుట్టుచున్నాడు	The boy is now in round hand
నేను నాకుమారుని మంచి మార్గమునకు తీసుకుని రావలెనని నయాన భయాన చూచినానుగాని కార్యము లేకపోయినది	I tried by all means, both rough and smooth, to correct my son; but in vain.
పోలీసు బంట్రోతు గస్తీతిరుగుచున్నాడు	The constable goes the rounds.
ఆకుటుంబము నిర్మూలమయినది; దుంపతెగిపోయినది	The family is ruined root and branch.
వానికి బుడ్డదిగినది	He has a rupture.
త్రాసు యిట్లా తీసుకొనిరా	Bring the scales here.
వాడు నాకు జామీను వున్నాడు	He is my surety or security
ఈమామిడిపండులో గుజ్జుతక్కువ	This mango is not pulpy.
ఆపండుమీద నూగుదులుపు	Shake off the pubes on the fruit.
దృష్టి తగలకుండా నుండుటకు గాను చేలలో దృష్టిబొమ్మను పెట్టెదరు	Scare crows are placed in the fields to remove the evil effects of the eye.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీవుచేసిన చేతలు నాహృదయములో మెసులుచున్నవి (ఒక డొక్కలో వేసి పెట్టినాను)	Your deeds still rankle in my breast.
అన్నము తపాలలోనుంచి వెలికి తోడినాడు	He scooped the food out of the pot.
కుక్కలను ఇండ్లలో తిరుగునిచ్చుట మంచిదికాదు	It is bad to give dogs the run of houses.
ఆయావును నమ్మరాదు, దగ్గరకుపోకు	The cow is not safe, do not go near her.
నాచాకు తుప్పుపట్టినది	My pen-knife has rusted.
పది గుడ్డముక్కలు నాకు మచ్చు చూపినాడు	He showed me ten pieces of cloth as samples.
రాయి కొండమీదినుంచి క్రిందికి బడబడమని దొర్లుచున్నది	The stone rolls down the rock rub-a-dub-dub.
గొర్రెలు నెమరువేసే జంతువులు	Sheep are ruminant animals.
వారికి పెద్దమాటలు జరిగినవి	Words ran very high between them.
వాడు తలాతోకా లేకుండా మాట్లాడుచున్నాడు	He talks without reason or rhyme.
వాడు పుక్కిలించినాడు	He rinced his mouth.
బుడ్డిలో నీళ్లుబోసి గుళగుళ లాడించి కడిగినాడు	He rinced the bottle with water.
బర్రె పాలువెన్న బాగా ఆవును	The milk of buffalo is rich.
ఆమెకు వేవిళ్లు	She is sick of qualm of pregnancy.
వాడు నాగోరు చిగురంట కోసినాడు	He cut my nail to the quick.
వానిది దోనెకడుపు	He is a pot bellied man.
ఈపనికి దరఖాస్తులు, నలుముఖములనుంచి వచ్చి పడుచున్నవి	Applications are pouring in for the post.
నారింజపండు తోలు వలిచినాడు	He peeled the orange.
(ఆలా వలిచిన తోళ్లు)	(Peelings.)
ఈమాత్రలవలన నీకు విరేచనమగును	These pills will open your bowels.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాడిపని విన్నన్న చెప్పినది వేదముగా నున్నది	He is considered an oracle.
నీవు పిలవని పేరంటము చెయ్యరాదు	You should not intrude or obtrude upon others.
కళాసులు చాప దింపుచున్నారు	The sailors lower or strike sail.
కొన్ని మంచిపద్యములు మీరు కంఠోపాఠము చెయ్యవలెను	You must get by rote some select verses.
వానిగడ్డము తుపురము మాసినది	His beard is rough.
ఈమూల తిరుగగానే మాయిల్లు	Our house is round the corner.
ఈతలుపుకు కీలుపూచినారు	This door is daubed or payed or coated with pitch.
పండు యెండినదిగాని తొడిమింకా పచ్చిగాయున్నది	The fruit is dried but the pedicle is still green.
డేగపిచ్చికను తన్నుకొని పోయినది	The hawk pounced on the sparrow.
వాడు 15 వ తారీఖున, 5 వ తారీఖు వేసి వక వుత్తరమున్ను 20 వ తారీఖువేసి వకవుత్తరమున్ను వ్రాసినాడు	He wrote two letters on the 15th one ante-dated 5th and the other post-dated 20th.
దేవుడు నాకు చెరుపుచేసినవాండ్లను శిక్షించినాడు.	God revenged me.
ఈ కథను విప్పగలవా?	Can you solve the riddle.
మావీధికి ఇది దాపుతోవకాదు చాలాచుట్టుదారి.	This is not a short cut to our street ; this is a round about or zigzag way.
వడ్రంగులు గజంబద్దలతో కొయ్య కొలుస్తారు.	Carpenters measure the wood with their rules.
యీకాకితమును రూళ్లువెయ్యి.	Rule this paper.
నాకు పుండు నొప్పిగానున్నది.	The wound pains me.
ఈగుడ్డ ఉచ్చమరకలుగా నున్నది.	This cloth is piss-burnt.
ఇవి హయిద్రాబాదు ముద్రవేసిన రూపాయిలు.	These rupees are of Hyderabad mintage.
నీ వనగా నాకు చీదర.	I am quite sick of you.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

PART I (B).

SOME ENGLISH IDIOMATIC EXPRESSIONS TRANSLATED INTO SUITABLE TELUGU.

She went astray.	ఆమె వ్యభిచారిణి యయినది.
They ran him down.	వానిని దూషించినారు.
This coat fits you to a T.	ఈచొక్కా నీకు తూచినట్లు సరిపోయినది.
My head swims.	నాతల తిరుగుచున్నది
He is at table.	వాడు భోజనము చేయుచున్నాడు.
I drained the cup of misery to the dregs.	నేను పడవలసిన పాట్లన్నియు పడ్డాను.
This climate tells upon me.	ఈయూరినీళ్లు నాకు జబ్బుచేస్తున్నవి.
I saw him in the article of death.	నేను వానిని మరణావస్థయందు చూచినాను.
The ship is under sail.	ఓడ పోవుచున్నది.
He ran the gauntlet.	వాడు సాహసము చేసినాడు.
He was art and part (or part and parcel) in this murder.	వాడు యీఖూనీలో సహాయుడుగా నుండెను.
She gave him good dressing.	వానిని చీవాట్లు పెట్టినది.
He rubbed up my memory.	వాడు నాకు జ్ఞాపకము చేసినాడు
He called the book in.	పుస్తకముమీద బరువు పెట్టి అణిగేలాగున చేసినాడు.
I ran through the money in a fortnight.	నే నా రూకలను ఒకపక్షములో సెలవు పెట్టినాను.
I threaded the crowd.	నేను గుంపులోనుంచి దూరివెళ్ళినాను.
He went to bed.	వాడు పరున్నాడు.
He went to the bed.	వాడు మంచముదగ్గిరకు వెళ్ళినాడు.
She is in a thriving way.	ఆమె కడుపుతోనున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

You had no call to do this.	ఈపనిచేయుటకు నీకేమిపట్టినది.
The ship draws very little water.	ఆపడవకొంచెము లోతునీళ్ళలో నయినా తేలుతుంది.
I have it under my thumb.	అది నాస్వాధీనములో నున్నది.
He is in rude health.	వాడు పిడిరాయివలె బలిసినాడు.
They paid him the last honours.	వానికి కర్మాంతములు చేసినారు.
I shall teach you a good lesson.	నిన్ను శిక్షించి బాగా బుద్ధిచెపుతాను.
He left no stone unturned to get his son educated.	వాడు కుమారుని విద్యవిషయమై చేయవలసిన ప్రయత్నములన్నియు చేసినాడు.
You see that the cap fits you.	గుమ్మడికాయల దొంగంటె బుజములుతడిమిచూచుకుంటున్నావు.
I shall draw out a letter.	నేనొక యుత్తరము వ్రాస్తాను.
He is tender-hearted.	వాడు దయార్ద్రహృదయుడు.
He is tender-eyed	వానికి దృష్టి మధ్యము.
She is a poor thing.	ఆమె బక్కపలచని మనిషి.
They are my care.	వారు నాసంరక్షణలో నున్నారు.
God avenged me.	దైవము నాకపరాధముచేసినవాండ్లను బాగా శాస్తిచేసినాడు.
We are in our down-hill course.	మాకు వృద్ధాప్యము వచ్చి క్షీణదశలో నున్నాము.
He lost himself in the wood.	వాడు అడవిలో తప్పిపోయినాడు.
He walled in the garden.	వాడు తోటచుట్టూ గోడపెట్టినాడు.
He is double with age.	వానికి వృద్ధాప్యముచేత నడుము వంగిపోయినది
I hold no commerce with strangers.	నేను పరాయివాళ్ళతో సహవాసము చెయ్యను.
He has now the ball at his feet.	ఇక వానిపని మూడుపువ్వులు ఆరుకాయలు or ఇక వాని దెబ్బే దెబ్బ.
I settled his accounts.	నేను వానిలెక్కలను ఫయిసలుచేసినాను or నేను వానిని చంపినాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Do not sit double.	గూనువంచుకొని కూర్చొనవద్దు.
She took the veil.	ఆమె సన్యసించినది.
All that you do is merely splitting hairs.	నీవు చేసేదంతా చమురుఖర్చేగాని పిల్ల బ్రతుకదు.
They put a spoke in his wheel.	వాని కార్యము భంగముచేసినారు.
She is an accomplished woman	ఆమె పనిపాటలలో నిపుణురాలు.
Dress the horse.	గుఱ్ఱమునకు మాలీసు చెయ్యి.
He was gathered to his fathers	వాడు చచ్చినాడు.
Your favour of the last month reached me.	మీరు క్రిందటినెలలో వ్రాయించిన యుత్తరము అందినది.
The house was the bone of this contention.	ఆయిల్లు మూలముగా యీకలహము వచ్చినది.
He is a very high man.	వాడు నిండా గర్వి.
These are the fly leaves of the book.	ఇవి ఆపుస్తకముయొక్క రక్షాపత్రములు-
He brought them under the yoke.	వారిని లోబరుచుకున్నాడు
They are on the wing.	ప్రయాణ సన్నాహముమీద నున్నారు.
All my horses will stand fire.	నాగుఱ్ఱములన్నియు తుపాకులు మొదలయినవి కాలిస్తే బెదరవు.
He flew in the face of his master.	వాడు యజమానిమీద తిరుగబడ్డాడు.
They fooled him out of his money.	వానిని పిచ్చివానినిచేసి డబ్బంతా లాగినారు.
He labours under hernia.	వానికిబుడ్డదిగినది
He is a hen-pecked husband.	వాడు భార్యకు గడగడ వణకుతాడు
This is an active disease.	ఇది త్వరితములోమనుష్యునిచంపేరోగము.
He uttered his last adieu.	వాడు చచ్చినాడు.
He bade adieu to the world.	వాడు సన్యసించినాడు.
He is a liar and drunkard into the bargain.	వాడు అబద్ధమాడేవాడే కాదు పైగా తాగుబోతుకూడాను
He took to his heels.	వాడు పారిపోయినాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

These words cut him to the heart.	ఈమాటలవల్ల వానిమనస్సు నొచ్చినది.
The horse got loose.	గుఱ్రము కట్టు తప్పించుకొన్నది.
Will you look in to-morrow ?	రేపు మాయింటికి వస్తావా?
They steamed from Masula to Vizag.	వారు బందరునుంచి పొగయోడ నెక్కి విశాఖపట్టణము పోయినారు.
They made him their luaghing stock.	వానిని ఎగతాళికి పట్టించినారు
He is a bull beggar.	వాడు గజదొంగ.
He cooked the accounts.	వాడు తప్పుడులెక్కలన్నిటిని లోపములు కనుబడకుండా దిద్దుబాట్లుచేసి సరి పుచ్చుకున్నాడు.
The ship went about.	ఓడ మళ్ళినది.
He wants it very bad.	అది వానికిచాలా అగత్యము.
This affair touched his pocket very much,	ఈవ్యాపారములో వాడు చాలా వ్రయ పడ్డాడు.
He lisps.	వాడు చిన్న పిల్లవలె ముద్దుమాట లాడు చున్నాడు.
He passed the rupee upon me as silver.	ఆరూపాయి వెండిదని నాకు అంటగట్టి నాడు.
He tried to raise the wind by selling his clothes.	పైబట్టలనమ్మి డబ్బుచెయ్యవలెనని చూచి నాడు.
He walks at a round pace.	వాడు త్వరగా నడుస్తాడు.
This is a deep road.	ఈదారి నీళ్ళు బురద.
He is an actor without a good delivery.	వాడు అభినయించలేని నటుడు.
Where is the wise woman ?	మంత్రసాని లేక వైద్యురాలు ఎక్కడ?
I had sooner die than do that.	నేను చచ్చినా ఆపని చేయను.
He prettily set off his daughter.	వాడు కుమార్తెను చక్కగా శృంగారించినాడు.
To tell rupees is easier than to tell two-anna pieces.	బేడలు లెక్కపెట్టుటకంటె రూపాయిలు లెక్కపెట్టుట సులభము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY.
Jangamwadi Math, VARANASI,
Acc No. 7586

He is indulged in strong waters.	వానికి త్రాగుడలవాటైనది.
There were six ayes and four noes about the question.	ఆవిషయము ఆరుగురొప్పుకున్నారు నలుగు రొప్పుకొనలేదు.
This put his back up.	ఇందుకు వానికి కోపము వచ్చినది.
He has a cast in his eye.	వాని కన్ను మెల్ల.
A man of great attainments.	గొప్ప విద్వాంసుడు.
He is abroad.	వాడు పరదేశమందున్నాడు.
He is a deaf adder.	వాడు మాటవినని మూర్ఖుడు.
He kept them at arm's length.	వారిని వాడెంతమాత్రము దగ్గిర చేరనివ్వలేదు.
The stag stood at bay among the dogs.	కుక్కలు జింకను నాలుగువైపుల చుట్టవేసి కదిలిపోనివ్వలేదు.
Hecarried it off bodily.	వాడది యావత్తు తీసుకొనిపోయినాడు.
He ran into my books.	వాడు నాకు బాకీపడ్డాడు.
I fought your cause with the Collector.	కలెక్టరుతో నీవిషయములో చాలావరకు చెప్పినాను.
The child is complaining.	పిల్లకు జబ్బుగా నున్నది.
His sands are run out.	వాడు చావు బ్రతుకులమీద నున్నాడు.
He has had his say.	తనివిదీర మాట్లాడినాడు.
You have hit the nail on the head.	నీకు కావలసినది లభించినది.
Can you hit upon my horse?	నాగుర్రమేదో కనుక్కొనగలవా?
Keep your seat till I come.	నేను వచ్చేవరకు కూర్చున్నచోటు విడువవద్దు.
I was in jest.	నేను నవ్వులాటకన్నాను.
You must pack up.	నీవు ప్రయాణమునకు మూట ముల్లె కట్టుకొనవలెను.
You must pack off.	నీవు త్వరగా పోవలెను.
I was poorly all yesterday.	నిన్న నెల్ల నాకు దేహము సరిలేదు.
Explain it piece-meal.	ముక్కముక్క వదిలిపెట్టకుండా విశదముగా చెప్పుము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

He composed their quarrel.	వారిని రాజీనామా పరచినాడు.
He is communicative.	వాడు బోళావాడు.
This wine has no body.	యీసారాలో ఘాటులేదు; చప్పగా నున్నది.
They got into my books.	వారు నాదయకు పాత్రులైనారు.
He bolted the fruit.	వాడు పండునులటుక్కున మింగినాడు.
He called in the old coin.	వాడు పాతనాణెమును కరిగించినాడు.
They called out upon him.	వానిని కూకలు పెట్టినారు
He has not yet shed his colt's tooth.	వానికి ఇన్ని ఏండ్లువచ్చినా చిన్నతనం చేష్టలు మానలేదు.
You must put your shoulder to the wheel.	నీచేతనైన ప్రయత్నములెల్ల చేయవలెను.
He set them by the ears.	వారికి కలహం పెట్టినాడు.
He shammed fever.	వాడు జ్వరమువచ్చినట్లు నటించినాడు.
He was arrested by the enemy and killed *on the spot*.	వాడు శత్రువులచే పట్టుబడి తక్షణము చంపబడెను.
He is a difficult man.	వాడు పీకులాటమనిషి.
He sees every thing double.	వానికి ఏవస్తువుచూచిన రెండు రెండుగా కనిపించుచున్నవి.
She is a lady of easy virtue.	ఆమె బోగముది.
It is an easy coat.	అది బిగువుగానుండని కోటు.
She is in the family way.	ఆమె గర్భిణిగానున్నది.
He is a family man.	వాడు దొంగలకు పెద్ద.
He is a chairman.	వాడు సభాధ్యక్షుడు లేక సవారిబోయి.
He plays fast and loose.	వాడు నిలకడలేని మనిషి.
He flew the enemy.	వాడు శత్రువులను తప్పించుకొని పారిపోయినాడు.
What are you for?	నీకేమి కావలెను.
Where are you for?	ఎక్కడికిపోతారు?
We are for Madras.	మేము చెన్నపురి పోతాము.
You must copy your elders.	నీవు పెద్ద లాచరించినదాని నాచరింపవలెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri.

He tried to corrupt the judge.	వాడు జడ్జికి లంచమియ్య వలెనని చూచినాడు.
You will find to your cost that what I said is true.	నీకు అనుభవమునకు వచ్చినపుడు నేచెప్పినది నిజమని విచారపడబోతావు సుమా.
Please to be covered.	దయచేసిటోపిపెట్టుకొనుము.
Coz, come here.	తమ్ముడూ యిలారా.
I cut his acquaintance.	నేను వాని స్నేహము వదలినాను.
He is a dangler about women	వాడు ఆడవాండ్ల ముడ్డిచుట్టూ తిరిగేవాడు.
He is a well cut figure.	వాడు నిండా అందగాడు.
I am quite sick of him.	నాకు వాడంటే అసహ్యము.
She is in the straw.	ఆమె పురుట్లోనున్నది.
I smoke a lie in what you say.	నీవు చెప్పేదానిలో అబద్ధమున్నదని నాకనుమానముగా నున్నది.
His attempts ended in smoke	వాని ప్రయత్నములు నిష్ఫలములయి పోయినవి.
He will take amiss if you speak to his wife.	వాని భార్యతో మాట్లాడితే వాడు తప్పుగా యెంచుకుంటాడు.
What possessed him to do this?	ఇది చేయుటకు వానికేమిపట్టినది.
I pledge my honor to do this.	నేను చెయ్యకపోతే, ఏమోయి పెద్దమనిషి అను.
They held forth all night.	వారు రాత్రంతా మాట్లాడుచుండిరి.
He keeps house with his brother.	అన్నగారున్నూ వాడున్నూ ఏక సంసారముగా నున్నారు.
He now lives low.	వా డిప్పుడు పథ్యముచేస్తున్నాడు.
Give me a needleful of thread	నాకు వకసారి సూదిలో గుచ్చుకోతగినంత దారమిమ్ము.
The roar of the canon makes me nervous.	ఫిరంగిధ్వనివింటే నాకు వళ్లు ఝుల్లుమంటున్నది.
A child has no chance with man.	పిల్లవాడు పెద్దవానితో పోరాడలేడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Brinjals are dog cheap or dead cheap.	వంకాయలు మురికీడై త్రిపోతున్నవి; మాయచవుక.
I searched for the book high and low.	నేను పుస్తకమునకు నలుముఖాల వెతికినాను.
Please cow the cow.	ఆయావును కొంచము అదలించుము.
He was taken to task.	వానిని చీవాట్లువేసినారు లేక వానిమీద తప్పుమోపినారు.
He got into hot water with them.	వానికి వారితో విరోధమువచ్చినది.
This is a mushroom project.	ఇది తుదకు తుస్సుమని పొయ్యేపని.
The draft is not negotiable at Madras.	ఈహుండి మద్రాసులో మారదు లేక చెల్లదు.
He is a near man.	వాడు లోభి.
He paid the debt of nature.	వాడు చచ్చినాడు.
They laid him in the narrow bed.	వానిని భూస్థాపితము చేసినారు.
She has a handsome neck.	ఆమె స్తనము లందముగా నున్నవి.
They oiled his palms.	వానికి లంచ మిచ్చినారు.
This is a house of office.	ఇది పాయఖానాదొడ్డి.
He has two nubile daughters.	వానివద్ద పెండ్లికెదిగిన పిల్లలిద్దరున్నారు.
He did it tooth and nail or heart and soul.	వాడు సర్వప్రయత్నములచేత చేసినాడు.
He knows her (carnally).	వాడు దానితో పోయినాడు.
He kissed the earth.	వాడు బోర్లపడ్డాడు.
He kissed the rod.	వాడు బతిమాలుకున్నాడు.
He is beside himself.	వాడు కొంచము చలచిత్తుడుగానున్నాడు
He came to himself or he became himself.	వానికి వళ్లు తెలిసినది.
I am not myself to-day.	ఈ దినము నాకు వళ్లు సరిలేదు.
You must keep yourself to yourself.	నీవు ఎవరిజోలికిపోకూడదు / నీవు ఎవరిజోక్యమునకు వెళ్ళకూడదు.
They sent him to Coventry.	వానిని వెలివేసినారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

He temporized with his creditors.	వాడు తన అప్పులవాళ్ళనుయివ్వాళకాదు రేపు, రేపుగా దెల్లుండియని కాలము గడపినాడు.
He tried to talk me over.	నన్ను మాటలచేత పడగొట్టవలెనని చూచినాడు.
The room is well storied.	గది చక్కగా అలంకరించబడియున్నది
He is out of sorts to-day.	ఈరోజున వాడేమో యిదిగానున్నాడు
He has sown his wild oats.	వాడు కాగి చల్లారిన పాలు; ఆరి తీరిన మనిషి.
He is a man with a single eye.	వాడు నిష్కపటి.
She is in her courses.	ఆమె కడగానున్నది.
We counted upon your kindness.	మేము నీదయను నమ్మకున్నాము
Will you help me to some rice?	కొంచము అన్నము వడ్డిస్తావా?
He is out-a-heels.	వాని చెప్పులు చిరిగిపోయినవి.
They hauled him over the coals.	వానిని చీవాట్లు పెట్టినారు
On this side of the grave; on the other side of the grave or beyond the grave.	ఇహమందు; పరమందు.
The fox earthed.	నక్క బొక్కలో దాగినది.
Take care, I will be about your ears.	జాగ్రత, ఒక చెంపకాయ పుచ్చుకుంటాను.
Earing time.	దున్నే కాలము.
Drop me a letter.	నాకొక ఉత్తరము వ్రాసివెయ్యి.
The cow has dropped a calf.	ఆవు ఒక లేగను వేసినది.
He came day after the fair.	సమయము దాటినతరువాత వచ్చినాడు.
He is a plain dealer.	వాడు నిష్కపటి.
He is a double dealer.	వాడు కపటి.
They are everyday people.	వారు సాధారణులు.
He gained the day.	వాడు జయించినాడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

He was cut for stone.	వానికి మూత్రద్వారములో చిక్కుకున్న రాయిని తీసివేయుటకు శస్త్రము చేసినారు.
I am quite in the dark about that.	దాని విషయములో నాకేమియు తెలియదు.
He discharged the debt.	అప్పు తీర్చినాడు.
He discharged the gun.	తుపాకి కాల్చినాడు.
He discharged the urine.	మూత్రమును విడిచినాడు.
He discharged the duties.	వాని విధులను వాడు నిర్వర్తించినాడు.
He discharged the servants.	నౌకరులను తీసివేసినాడు.
My elder daughter is engaged but the younger is disengaged.	నా పెద్దకుమార్తెకు వరుడు కుదిరినాడు గాని చిన్న కుమార్తెకు కుదరలేదు.
They have cut.	వారికి మాటలు లేవు.
What cheer!	క్షేమమా!
He is a chatter box.	వాడు తెగ పేలుతాడు.
The liquor flew to his head.	వానికి సారా తలకెక్కినది.
It is two hundred miles as the crow flies.	కాకివలె సూటిగాపోతే రెండువందల మైళ్లు.
I am his dupe.	నేను వానిచేత మోసపోతిని.
He dwelt upon the subject.	ఆవిషయమై చాలాసేపు చెప్పినాడు.
This boy is dapper (adj)	యీ పిల్లవాడు చిచింద్రి; మిరియపుగింజ; మెరికె.
He is close fisted.	వాడు లోభి.
She bolted the corn.	ఆమె ధాన్యమును జల్లించినది.
I have a bone to pick with him.	నాకు, వానికి ఒక పేచులాటయున్నది.
He retired into his heart.	వాడు తదేక ధ్యానముగా నున్నాడు.
He rode the high horse.	వానికి గర్వమెక్కినది.
This town is hot bed of cholera.	ఈయూరు కలరాకు పుట్టినిల్లు.
He took the bull by his horns.	వాడు అసాధ్యమని తోచేపనికి సాహసించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

They are select men.	వారు మహానుభావులు.
She is a seemly person.	ఆమె అందగత్తె.
This is a mere put off.	ఇది వట్టిసాకు.
I gave him his quietus.	వాడు మళ్ళీ నోరెత్తకుండా తగిన సమాధానము చెప్పినాను.
I have no occasion for the cart.	నాకు బండి జరూరులేదు.
He is an obliging man.	వాడుపకార బుద్ధిగలవాడు.
This custom still obtains in Northern India.	ఈయాచారము ఉత్తర హిందూస్తానమందు ఇంకాయున్నది.
He is a man of acute intellect	వాడు సూక్ష్మబుద్ధిగలవాడు; వానిది కుశాగ్రబుద్ధి.
He is a man of obtuse intellect.	వాడు మందబుద్ధిగలవాడు; వానిది ముసలాగ్రబుద్ధి.
He is still single.	వానికింక వివాహము కాలేదు.
His head is turned.	వానికి గర్వమెక్కినది.
Will you try a cheroot?	చుట్ట తాగుతావా?
He caught them at unawares.	వారిని అధాటుగా పట్టుకున్నాడు.
At last he showed his teeth.	మొదట సాధువుగా కనుబడి తుదకు క్రూరత్వమును బయలుబెట్టినాడు.
She is on the town.	ఆమె పడుచుకొని తింటున్నది.
I chewed betel-nut to stay my stomach.	వమనము కాకుండా నుండుటకుగాను తాంబూలము వేసుకున్నాను.
I have sold the garden for a mere song.	తోట బహుస్వల్పములో అమ్మివేసినాను.
He shaved the ground with the spade.	నేలను పారతో చెక్కినాడు.
He set the dogs on me.	కుక్కలను నామీద ఉసుకల్పినాడు.
After he settled in life he got grave.	వివాహమైన తరువాత పెద్దమనిషి తరహా నేర్చుకున్నాడు.
I set him down properly.	నేను వానిని దిట్టంగా ఝాడించినాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

The knife is fire-new.	ఈకత్తి సరికొత్తది.
He has it under his fingers' ends.	వానికది కరతలామలకముగా నున్నది.
He fillips the drum.	వాడు తాంబూర మీటుచున్నాడు.
She fillips.	ఆమెరమ్మని వ్రేలితో సంజ్ఞ చేయుచున్నది.
In our last tour to Madras we saw much company.	క్రిందటిపర్యాయము చెన్నపట్టణపు సబూరులో మాకు విదులు బాగా తగిలినవి
This is a common shore.	ఇది బహిర్భూమికి పోయ్యే స్థలము.
He carries tales.	వాడు కొండెములు చెప్పుచున్నాడు.
My little cherub.	నాముద్దులబిడ్డ.
I set no store by him.	నేను వానిని లక్ష్యపెట్టను.
You pay me a compliment, I do not deserve that.	మీరు నాయందుదయచేత అలా చెపుతారు గాని నేనంతకు తగను.
She is a drunken baggage.	అది తాగుబోతుముండ.
In trial he kicks the beam.	పరీక్షచేస్తే నోరుతెరుస్తాడు.
We will bear your company.	మేము మీతో కూడా వస్తాము.
I shall beat up your quarters to-morrow.	నేను రేపు నీబసకు వస్తాను.
I am always at your beck and call.	నేను ఎల్లప్పుడు తమ ఆజ్ఞకు చేతులుకట్టుకొని యున్నాను.
I have been to Madras.	నేను మద్రాసుపోయి వస్తిని.
He is before the world.	వాడు భాగ్యవంతుడు.
I drew my first breath at Koorada but I do not know where I shall draw my last.	నేను కూరాడలో పుట్టినానుకాని యెక్కడ చచ్చిపోతానో తెలియదు.
I saw first at Koorada.	నేను కూరాడలో పుట్టినాను.
She wears the breeches.	ఆమె మగనిని చేతిక్రింద వేసుకున్నది.
He is by himself in England.	వాడు సీమలో ఒంటరిగా నున్నాడు.
I bought him off.	పైవారికి లంచమిచ్చి వానిని తప్పించినాను.
Finding the cost clear, I spoke to him.	ఎవరులేకుండా చూచి వానితో మాట్లాడినాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

He is a disgrace to his cloth.	వాడు వంశము చెడబుట్టినాడు.
Come! What is the use of it?	మంచిది, దానివల్ల ప్రయోజనమేమి?
The hill commands an extensive view.	ఆకొండమీద నెక్కితే చుట్టుపట్ల చాలా దూరముబాగాకనుపించుచున్నది.
